
భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక



## రంగారెడ్డి



# పనికో రేటు. ఫైల్ మూవ్ కావాలంటే చేతులు తడపాల్సిందే..

**రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అవినీతి జాడ్యం**
**అందుకోసం ప్రత్యేక వింగ్ ఏర్పాటు**
**డీఈవో కార్యాలయంలో జరుగుతున్న కరప్షన్‌ను అరికట్టాలని ఇటీవల ఏసీబీ డైరెక్టర్‌కు ఫిర్యాదులు**
**అంతలోనే రూ.70 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన సీనియర్ అసిస్టెంట్ శ్రీధర్**

**రంగారెడ్డి, :** జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అవినీతి రాజ్యమేలుతున్నది. డీఈవో కార్యాలయంలో ఏ చిన్న పనికైనా లంచాలు తీసుకుంటున్నారని ..ఇందుకోసం ప్రత్యేకంగా వింగ్‌ను ఏర్పాటు చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

జిల్లావిద్యాశాఖ కార్యాలయంలో అవినీతి పెద్ద ఎత్తున జరుగుతున్నదని కొంతమంది ఎంఈవోలు డీఈవో కార్యాలయం లో డిప్యుటేషన్‌పై పనిచేస్తూ ప్రతి పనికీ లంచాలు తీసుకుంటు న్నారని.. వారిపై సమగ్ర విచారణ జరిపించాలని ఫిబ్రవరి 4న తెలంగాణ బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర అధ్యక్షుడు నరేందర్‌గౌడ్ ఏసీబీ డైరెక్టర్‌కు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదుచేసి 20 రోజులు గడవకముందే ఆ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న శ్రీధర్ లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డాడు. ఏసీబీ, బీసీబీ జాంతే నహీ తమ పని తాము చేసుకుంటూ వెళ్తామని ఏకంగా ఏసీబీకే సవాల్ విసిరారనే ఆరోపణలున్నాయి.

**ఫిక్స్ చేసి మరీ వసూలు..**

డీఈవో కార్యాలయంలో జరిగే ప్రతి పనికీ ఇంత మొత్తం చెల్లించాలని ఫిక్స్ చేసి మరీ వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఉపాధ్యాయుల డిప్యుటేషన్‌పై బదిలీలు.. ప్రైవేట్ పాఠశాలల స్థాయి పెంచడం, కొత్తగా ప్రైవేట్ పాఠశాలలకు అనుమతులివ్వడం.. పరీక్ష సెంటర్ల కేటాయింపు, ఇతర బిల్లుల మంజూరుకు ఫైలుకో రేటు ఫిక్స్ చేసినట్లు ప్రచారం జరుగుతున్నది. డీఈవో కార్యాలయంలో ఎంఈవోలు డిప్యుటేషన్‌పై పనిచేస్తున్నారు.

వీరే కిందిస్థాయి నుంచి వచ్చే ఫైళ్ల నుంచి లంచాలు వసూలు చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. జిల్లా పరిధిలో అనేక కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలున్నాయి. అలాగే, కొత్తగా ఏర్పాటయ్యే ప్రైవేట్ పాఠశాలలు కూడా నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్నాయి. విద్యాశాఖ నిబంధనల ప్రకారం పాఠశాలల ఏర్పాటుకు అవసరమైన



గదులు, ప్లేగ్రౌండ్, అనుభవజులైన ఉపాధ్యాయులు, ఫైర్‌సేఫ్టీ వంటి వసతులుండాలి. కానీ, ఇవేం లేకుండానే లంచాలు తీసుకుని అనుమతులు జారీ చేస్తున్నారనే ఆరోపణలున్నాయి.

**ఫీజుల నియంత్రణ పట్టని అధికారులు..**

జిల్లాలో అనేక ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు ఫీజులను అడ్డగోలుగా వసూలు చేస్తున్నాయి. కార్పొరేట్ పాఠశాలల పేరుతో లక్షలాది రూపాయల ఫీజుతోపాటు డొనేషన్లు వసూలు చేస్తున్నారు. అలాగే, పాఠశాలల్లోనే నోటుపుస్తకాలు, పాఠ్యపుస్తకాలు వంటివి అధిక ధరలకు అమ్ముతు న్నారు. ఇలాంటి వాటిపై నిఘా పెట్టాల్సిన విద్యాశాఖ అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదన్న ఆరోపణలున్నాయి.

**ఎన్‌వోసీ జరీ కోసం రూ.70 వేలు తీసుకుంటూ ..**

డీఈవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న శ్రీధర్ రూ.70 వేలు లంచం తీసుకుంటూ శుక్రవారం ఏసీబీకి పట్టుబడ్డాడు. ఈ కార్యాలయంలో పెద్ద ఎత్తున అవినీతి జరుగుతున్నదని ఇటీవల కొందరు ఏసీబీ డైరెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో దృష్టి సారించిన ఏసీబీ అధికారులకు డీఈవో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ శ్రీధర్ మొయినాబాద్ మండలంలోని ఓ ప్రైవేట్ పాఠశాలకు సీబీఎస్సీ సిలబస్‌తో ఏర్పాటు చేసే పాఠశాలకు ఎన్‌వోసీ జారీ విషయంలో పాఠశాల యాజమాన్యం నుంచి రూ. 70 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడు. దీంతో ఆ కార్యాలయంలో అవినీతి ఏ స్థాయిలో జరుగుతుందో శ్రీధర్ పట్టుబడటంతో బట్టబయలైంది.

# పట్నం ఫలితాలనువెంటనే ప్రకటించాలి



రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి బీఆర్ఎస్‌ప్రతినిధుల బృందం వినతి

**రంగారెడ్డి, ఫిబ్రవరి 21 :** ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ ఎన్నిక ఫలితాలను వెంటనే ప్రకటించాలని బీఆర్ఎస్ ప్రతినిధుల బృందం శనివారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారిని కలిసి వినతిపత్రం అందజేసింది. ఈ బృందంలో బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, ఎమ్మెల్యే కేపీ వివేకానంద, ఎమ్మెల్సీలు దాసోజు శ్రవణ్, శంభీపూర్ రాజు ఉన్నారు. ఈ సందర్భంగా వారు ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో ఈనెల 17న జరిగిన చైర్మన్ ఎన్నిక రిజల్ట్‌ను ప్రకటించకుండా అధికారులు అక్రమంగా నిలిపేశారని.. సుదర్శన్‌రెడ్డిని వెంటనే చైర్మన్‌గా ప్రకటించడంతోపాటు వైస్ చైర్మన్ ఎన్నికను త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ నుంచి 13 మంది కౌన్సిలర్లుగా గెలుపొందారని, అలాగే, స్వతంత్ర అభ్యర్థితోపాటు బీజేపీ అభ్యర్థి మద్దతు ఉందని..19వ వార్డు నుంచి గెలిచిన ఆకుల యాదగిరి గైర్హాజరు కావడంతో ఈనెల 16న నిర్వహించాల్సిన మీటింగ్‌ను ఈ నెల 17న జరిపారన్నారు. కాగా, యాదగిరి కనిపించడంలేదని అధికార పార్టీ నాయకులు ఆయన కుమారుడితో హైకోర్టులో పిటిషన్ వేయించి ఎన్నిక అధికారులు అక్రమంగా నిలిపేశారని.. సుదర్శన్‌రెడ్డిని వెంటనే చైర్మన్‌గా ప్రకటించడంతోపాటు వైస్ చైర్మన్ ఎన్నికను త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ నుంచి 13 మంది కౌన్సిలర్లుగా గెలుపొందారని, అలాగే, స్వతంత్ర నిర్వహణకు అడ్డంకులు సృష్టించారన్నారు. అందులో భాగంగానే ఈ నెల 17న జరిగిన కౌన్సిల్ సమావేశంలో 15 మంది కౌ న్సిలర్లు సుదర్శన్‌రెడ్డిని చైర్మన్‌గా ఎన్నుకున్నారని, రిటర్నింగ్ అధికారి కూడా దానిని ప్రకటించారని.. అయితే, వైస్‌చైర్మన్ ఎన్నిక జరుగుతుండగానే హైకోర్టు నుంచి స్టే వచ్చిందని అధికారులు అర్ధాంతరంగా నిలిపేశారని వివరించారు. 19వ వార్డు నుంచి గెలిచిన ఆకుల యాదగిరి గైర్హాజరు కావడంతో ఈనెల 16న నిర్వహించాల్సిన మీటింగ్‌ను ఈ నెల 17న జరిపారన్నారు. కాగా, యాదగిరి కనిపించడంలేదని అధికార పార్టీ నాయకులు ఆయన కుమారుడితో హైకోర్టులో పిటిషన్ వేయించి ఎన్నిక నిర్వహణకు అడ్డంకులు సృష్టించారన్నారు. అయినా ఆకుల యాదగిరి ఈ నెల 17న జరిగిన కౌన్సిలర్ సమావేశానికి హాజరై ప్రమాణ స్వీకారం కూడా చేసి బీఆర్ఎస్ అభ్యర్థి సుదర్శన్‌రెడ్డికి మద్దతుగా చేతులెత్తి ఓటువేశారని.. మినిట్ బుక్‌లోనూ సంతకం చేశారని వివరించారు. కోరం ఉన్నా ఉద్దేశపూర్వకంగానే చైర్మన్ ఫలితాన్ని అధికారులు ప్రకటించటం లేదన్నారు. తమరు జోక్యం చేసుకుని చైర్మన్ ఎన్నిక ఫలితాలను వెల్లడించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. చర్యలు తీసుకోకపోతే బీఆర్ఎస్‌పార్టీ రాజ్యాంగ ప్రక్రియతో సహా తగిన చట్టపరమైన మార్గాలను అనుసరించాల్సి వస్తుందని వారు పేర్కొన్నారు.

# పెండింగ్ బకాయిలు చెల్లించాలని రోడ్డెక్కిన రైతన్న

**మొక్కజొన్న డబ్బులు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్**

**కేశంపేట :** రైతుల నుంచి సేకరించిన మొక్కజొన్న డబ్బులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీపీ రవీందర్‌యాదవ్ అన్నారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శనివారం కేశంపేట తహసీల్దార్ కార్యాలయం ఎదుట మెరుపు ధర్నా నిర్వహించారు.



ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతులు పండించిన మొక్కజొన్న పంటను రెండు నెలల కిందట సీసీఐ కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించి.. ఇప్పటికీ డబ్బులు చెల్లించలేదన్నారు. పంటను అప్పులు చేసి అన్నదాతలు సాగు చేశారని.. డబ్బులు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మండలంలో 561 మంది రైతులకు దాదాపు రూ.6 కోట్ల వరకు బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని వెంటనే విడుదల చేయాలన్నారు.

నాలుగు రోజుల్లో డబ్బులు చెల్లించకుంటే మండల కేంద్రంలో మహాధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మురళీధర్‌రెడ్డి, షాద్‌నగర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణగౌడ్, పీఏసీఎస్ కొత్తపేట మాజీ చైర్మన్ జగదీశ్వర్‌గౌడ్, మాజీ వైస్ చైర్మన్ అంజిరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు వేణుగోపాల్‌చారి, రాజు, రమేశ్‌యాదవ్, మాజీ సర్పంచ్‌లు నవీన్‌కుమార్, వెంకట్‌రెడ్డి, తిరుమల్‌రెడ్డి శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీ మల్లేశ్‌యాదవ్, నాయకులు సురేందర్, పర్వత్‌రెడ్డి, అశోక్, జమాల్‌ఖాన్, సాజిద్, జగన్‌రెడ్డి, మన్మథరెడ్డి, ప్రేమ్‌కుమార్‌గౌడ్ పాల్గొన్నారు.

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక

## జనగాం




# కోదాడ పట్టణంలో బజాజ్ ఫైనాన్స్ కార్యాలయంలో రికవరీ మేనేజర్ గోల్ మాల్

## - భారీ గోల్ మాల్











**సూర్యాపేట జిల్లా,కోదాడ. భవిష్యత్ ప్రజాపాలన జర్నలిస్ట్ తిరుపతి**

బాధితుల నుండి డబ్బులు తీసుకొని రిసిప్ట్ ఇవ్వకుండా పరరైనా గంగిశెట్టి వెంకటేష్...పదుల సంఖ్యలో బాధితులు...లక్షల రూపాయలతో పరరైనా గంగిశేటి వెంకటేష్...బజాబ్ ఫైనాన్స్ వద్ద బాధితులు ఆందోళన...మునగాల మండలం కలకోవ గ్రామానికి చెందిన కాసాని శ్రీను లోన్ డబ్బులను ఫోన్ పే నుండి రెండు లక్ష రూపాయలు కొట్టించుకొని ఉడాయించిన మేనేజర్...

# సేవాలాల్ మహారాజ్ జీవితం బంజారా సమాజానికి స్ఫూర్తిదాయకం సర్పంచ్ రామావత్ పద్మ నారాయణ నాయక్

**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన**

గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జీవితం ఆదర్శ ప్రాయం అని పెద్దగట్టు సర్పంచ్ రామావత్ పద్మ నారాయణ నాయక్ అన్నారు శనివారం దేవరకొండ పట్టణంలోని బంజారా భవన్లో నిర్వహించిన గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న పద్మ నారాయణ నాయక్ గిరిజన నాయకులు, అధికారులతో కలిసి భోగ్



బండార్ కార్యక్రమంలో ఎంఎల్ఎ బాలునాయక్ తో పాటు పాల్గొని సేవలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో పాప నాయక్ పాండు నాయక్ కౌన్సిలర్ రుప్లా నాయక్ అజయ్ చంద్ర మరియు అధికారులు, గిరిజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# సేవాలాల్ మహారాజ్ జీవితం బంజారా సమాజానికి స్ఫూర్తిదాయకం సర్పంచ్ రామావత్ పద్మ నారాయణ నాయక్





**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన**

గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జీవితం ఆదర్శ ప్రాయం అని పెద్దగట్టు సర్పంచ్ రామావత్ పద్మ నారాయణ నాయక్ అన్నారు శనివారం దేవరకొండ పట్టణంలోని బంజారా భవన్లో నిర్వహించిన గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న పద్మ నారాయణ నాయక్ గిరిజన నాయకులు, అధికారులతో కలిసి భోగ్ బండార్ కార్యక్రమంలో ఎంఎల్ఎ బాలునాయక్ తో పాటు పాల్గొని సేవలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో పాప నాయక్ పాండు నాయక్ కౌన్సిలర్ రుప్లా నాయక్ అజయ్ చంద్ర మరియు అధికారులు, గిరిజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బంజారాల ఆరాధ్య దైవం, అహింసా మూర్తి సద్గురు సంత్ శ్రీ శ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు







**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన**

సంత్ సేవాలాల్ మహారాజ్ బంజారా సమాజానికి చెందిన ఆధ్యాత్మిక గురువు మరియు సంఘ సంస్కర్త. ఆయన జయంతిని తెలంగాణ రాష్ట్రంలోని బంజారా సమాజ ప్రజలు ఘనంగా జరుపుకుంటారు. నేడు దేవరకొండ పట్టణంలో ఎమ్మెల్యే బాలునాయక్ ఆధ్వర్యంలో లో బంజారాల ఆరాధ్య దైవం, అహింసా మూర్తి సద్గురు సంత్ శ్రీ శ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు శనివారం అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి అనంతరం నిన్నటి ఎన్నికలో కౌన్సిలర్ గా బాధ్యతలు స్వీకరించిన 5వ వార్డు సభ్యురాలు కన్యా సేవ్యా నాయక్ 7వ వార్డు సభ్యులు సాయి చంద్ర గౌడ్ 8వ వార్డు సభ్యులు అజయ్ చంద్ర 16వ వార్డు సభ్యులు రూప్లా నాయక్ మాజీ ఎంపీటీసీ పాప నాయక్ మండల సర్పంచ్ పోరం అధ్యక్షుడు కొర్ర రాంసింగ్ నాయక్ శక్రుతాండ వార్డు సభ్యులు చరణ్ లాల్ పాండు నాయక్ రమేష్ నాయక్ గణేష్ నాయక్ మరియు అధికారులు భక్తులు నాయకులు పాల్గొన్నారు

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక

# సేవాలాల్ మహారాజ్ జీవితం లంబాడీ సమాజానికి స్ఫూర్తిదాయకం కౌన్సిలర్ అజయ్ చంద్ర







నల్లగొండ దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన
గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జీవితం ఆదర్శ ప్రాయం అని కౌన్సిలర్ అజయ్ చంద్ర అన్నారు శనివారం దేవరకొండ పట్టణంలోని బంజారా భవన్లో నిర్వహించిన గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న అజయ్ చంద్ర గిరిజన నాయకులు, అధికారులతో కలిసి భోగ్ బండార్ కార్యక్రమంలో ఎంఎల్ఎ బాలునా యక్ తో పాటు పాల్గొని సేవలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో పాప నాయక్ పాండు నాయక్ కౌన్సిలర్ రుప్లా నాయక్ కన్యా సేవ్యా నాయక్ మరియు అధికారులు, గిరిజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఉమ్మడి జిల్లాకు కాంగ్రెస్ ఉరి

**హనుమకొండ సబర్బన్/తొర్రూరు, ఫిబ్రవరి 20:** సాగునీటి సరఫరా విషయంలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉరేస్తున్నదని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఆరోపించారు. శుక్రవారం ఆయన మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్‌భాస్కర్, పెద్ది సుదర్శన్‌రెడ్డి, అరూరి రమేశ్, గండ్ర వెంకటరమణారెడ్డి, చల్లా ధర్మారెడ్డితో కలిసి ధర్మసాగర్ మండలం ఉనికిచర్ల శివారులోని దేవాదుల పంపుహౌస్‌ను పరిశీలించారు. మోటర్లు ఎందుకు నడుస్తలేవని అడిగి తెలుసుకున్నారు.

అనంతరం మహబూబాబాద్ జిల్లా తొర్రూరులో బీఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో హరీశ్‌రావు మాట్లాడుతూ.. దేవాదుల ప్రాజెక్ట్ ప్రారంభమైన నాడు పంపింగ్ కోసం కనీసం వంద రోజులు కూడా నీరు అందుబాటులో ఉండేది కాదని, ఇలాంటి ప్రాజెక్ట్‌కు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సమ్మక్క బరాజ్‌ను కట్టి 365 రోజులు నీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నారని అన్నారు. యేటా 60టీఎంసీల నీటిని తోడుకునే అవకాశం ఉన్నా సరైన నిర్వహణ లేని కారణంగా సగం కూడా పంపింగ్ చేయలేకపోతున్నారని విమర్శించారు.

బీఆర్ఎస్ హయాంలోనే దేవాదుల మొదటి దశ, రెండో దశ, మూడో దశ పనులు పూర్తయ్యాయని, ప్రస్తుత కాంగ్రెస్‌ప్రభుత్వ అసమర్ధత వల్ల రైతులు వినియోగించుకోలేకపోతున్నారని విచారం వ్యక్తం చేశారు. గతేడాది దేవన్నపేట పంపుహౌస్ నుంచి ధర్మసాగర్ రిజర్వాయర్‌లోకి హడావుడిగా గాలిమోటర్ వేసుకుని వచ్చి మంత్రులు చేసిన ప్రారంభోత్సవం హస్యాస్పదంగా మారిందన్నారు. కేవలం 3వేల ఎకరాల భూసేకరణతో పిల్ల కాల్వల పనులు పూర్తి చేయాల్సి ఉండగా, అది కూడా చేయలేని అసమర్ధ ప్రభుత్వంగా కాంగ్రెస్‌ను విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లుతెరిచి అన్ని పంపులను నడిపించి పంటలు ఎండిపోకుండా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

రెండు చోట్ల కడియం కావ్య ఓటు హక్కు ఎలా ఉపయోగిస్తారు?
తొర్రూరులో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధినేత రాహుల్‌గాంధీ రాజ్యాంగ పుస్తకాన్ని పట్టుకొని దేశవ్యాప్తంగా పర్యటిస్తుంటే, తెలంగాణలో మాత్రం కాంగ్రెస్ నాయకులే రాజ్యాంగాన్ని తుంగలో తొకుతున్నారని అన్నారు. తొర్రూరు మున్సిపల్ జరిగిన ఎన్నికల్లో ప్రజల తీర్పు బీఆర్ఎస్‌కు అనుకూలంగా వచ్చిందని, తొమ్మిది వార్డుల్లో కౌన్సిలర్లు గెలవడం ఇందుకు నిదర్శనమని పేరొన్నారు. అయితే, అధికార బలంతో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేసిందని విమర్శించారు.



ఎంపీ కడియం కావ్యకు వరంగల్‌లో ఓటు ఉండగా, మళ్లీ తొర్రూరులో ఓటు వినియోగానికి అనుమతించడం చట్ట విరుద్ధమన్నారు.
ఆలంపూర్ నియోజకవర్గంలో ఓటు మార్పుకు అనుమతి ఇవ్వని అధికారులు, ఇకడ మాత్రం అనుమతించడం అధికార దుర్వినియోగానికి నిదర్శనమని విమర్శించారు. దీనిపై న్యాయపరంగా పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. తొర్రూరు మున్సిపల్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా సుమారు 1400 మంది పోలీసులను మోహరించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, బీఆర్ఎస్ కార్యకర్తలను అణచివేయడానికి పోలీసులను వాడుకున్నారని మండిపడ్డారు. ఓటర్ల మద్దతు లేనందున కాంగ్రెస్ పార్టీ పోలీసులను అడ్డం పెట్టుకొని గెలిచిందన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రాజ్యాంగ పరిరక్షణపై మాట్లాడుతున్నప్పటికీ, రాష్ట్రంలో ప్రజాస్వామ్యం దెబ్బతింటే ఎందుకు స్పందించడంలేదని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో పారదర్శకత లేదని, రైతు సమస్యలపై ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో బీఆర్ఎస్‌కు ప్రజల్లో విశేష మద్దతు ఉందని, రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ భారీ విజయాన్ని సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఉద్యమ నేత కేసీఆర్ నాయకత్వంలో రాష్టం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందిందని, మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.
ధర్మసాగర్‌లో కార్పొరేషన్ మాజీ చైర్మన్లు నాగుర్ల వెంకటేశ్వర్లు, ఎర్రోళ్ల శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేశ్‌రెడ్డి, మర్రి యాదవరెడ్డి, గంట రవికుమార్, గుండ్రెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, మండల నాయకులు కర్ర సోమిరెడ్డి, బండ రత్నాకర్‌రెడ్డి, భగవాన్‌రెడ్డి, విక్టర్ బాబు, బొడ్డు ప్రతాప్, లాల్ మహ్మద్, లక్క శ్రీనివాస్, బెల్లం ప్రేమ్‌కుమార్, తొర్రూరులో మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్‌భాసర్, శంకర్‌నాయక్, పెద్ది సుదర్శన్‌రెడ్డి, బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేశ్‌రెడ్డి, మర్రి యాదవ్‌రెడ్డి, మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, పట్టణ అధ్యక్షుడు బిందు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్



# బాలల హక్కుల పరిరక్షణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి



**హనుమకొండ చౌరస్తా :** బాలల హక్కుల పరిరక్షణ కు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్ పర్సన్ కొత్తకోట సీతా దయాకర్‌రెడ్డిరెండు రోజుల పర్యటనలో భాగంగా శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్?? హాలులో హనుమకొండ, వరంగల్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ , విద్యా, వైద్యారోగ్య, కార్మిక, పోలీస్ శాఖల అధికారులు, బాలల న్యాయ మండలి, చైల్డ్?? వెల్ఫేర్ కమిటీతో నిర్వహించిన సమీక్షా సమావేశాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమీక్ష నిర్వహించారు. శుక్రవారం ఆయా ప్రాంతాల్లో కమిషన్ పర్యటన సందర్భంగా ఆనేక సమస్యలు గుర్తించామని ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని పేర్కొన్నారు. మరుగుదొడ్లు, మూత్రశాలలు లేవని, విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడంలేదని, హనుమకొండ, వరంగల్ డీఈవోలు సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు.
జిల్లాలో గర్భిణిలు, బాలింతలు, ఇమ్యూనైజేషన్ స్టేటస్ వివరాలను అందించాలని హనుమకొండ డీఎంహెచ్‌వో డాక్టర్ అప్పయ్యను ఆదేశించారు. బాలల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు చేపట్టాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సూచించారు. త్వరలో బాల్యవివాహ నిషేధ చట్టం, బాల్యవివాహాల నిర్మూలన, పోక్సో చట్టంపై పెద్దఎత్తున అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తామన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని పేర్కొన్నారు. మరుగుదొడ్లు, మూత్రశాలలు లేవని, విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడంలేదని, హనుమకొండ, వరంగల్ డీఈవోలు సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు.
జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జిల్లాలో బాలల కోసం ప్రత్యేకంగా స్టూడెంట్ వెల్‌నెస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, దీని ద్వారా వారి మానసిక వికాస స్థాయిలను గుర్తించి అవసరమైన వారికి ఆత్మస్థైర్యాన్ని కల్పించే చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. సమావేశంలో కమిషన్ సభ్యులు మరిపల్లి చందన, బండి అపర్ణ, కంచర్ల వందనగౌడ్, వచన్ కుమార్, ప్రేమలత అగర్వాల్, డీఆర్వో వైవీ గణేష్, ఆర్జేడీ ఝాన్సీ లక్ష్మీబాయి, జిల్లా సంక్షేమ అధికారులు విశ్వజ, మల్లీశ్వరి,అడిషనల్ డీసీపీ ఎన్.రవి, భూపాలపల్లి అడిషనల్ ఎస్పీ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

